రిజర్వేషన్లపై బీహార్ హైకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

సుప్రీం కోర్టులో జస్టిస్ ఈశ్వరయ్య పిటిషన్

న్యూఢిల్లీ: విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం బీహార్ రాష్ట్రం 65 శాతానికి పెంచిన రిజర్వేషన్లను పాట్నా హైకోర్టు కొట్టివేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ మేరకు పాట్నా హైకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ ఏపీ హైకోర్టు మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వీ ఈశ్వరయ్య సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. పాట్నా హైకోర్టు ఆదేశాలు ఆర్టికల్ 14, 15, 16 కింద సమానత్వ నిబంధనను ఉల్లంఘించినట్టుగా ఉందని ఆయన ఆరోపించారు.

కొవిడ్‌తో ప్రతివారం 1,700 మంది మృతి

మహమ్మారి ఇంకా ముగియలేదు: డబ్ల్యూహెచ్‌వో

న్యూఢిల్లీ: యూఎస్ అధ్యక్షుడు జో బైడెన్ కరోనా బారిన పడ్డ వేళ కొవిడ్-19 ఇంకా అంతం కాలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాల ప్రజలను హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా వల్ల ప్రతి వారం 1,700 మంది మృత్యువాత పడుతున్నారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో టీకా వేయించుకోవడం, మాస్క్ ధరించడం, పరీక్ష చేయించుకోవడం లాంటి ప్రాథమిక ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించింది. కేపీ.3, ఎల్‌బీ.1 వేరియంట్లు పెరుగుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది.

ముస్లిం వివాహ చట్టం రద్దుకు అస్సాం ఆమోదం

గువాహటి: ముస్లిం వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం, నిబంధనలు, 1935ను రద్దు చేసేందుకు అస్సాం క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. కొన్ని పరిస్థితుల్లో వివాహ అర్హత వయసు కన్నా తక్కువ వయసుగల వారికి పెండ్లి చేయడానికి ఈ చట్టం అనుమతి ఇస్తున్నది. వివాహం, విడాకుల రిజిస్ట్రేషన్‌లో సమానత్వాన్ని తీసుకురావడానికే ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తెలిపారు. దీనికి సంబంధించిన బిల్లును రానున్న వర్షాకాల సమావేశాల్లో శాసన సభలో ప్రవేశపెడతామని చెప్పారు.

పాముకాటుకు విరుగుడుగా రక్తాన్ని పల్చబరిచే మందు

న్యూఢిల్లీ, జూలై 18: సాధారణంగా రక్తాన్ని పల్చబరిచేందుకు వాడే 'హిపారిన్' ఔషధం.. పాము కాటుకు విరుగుడుగా పనిచేస్తుందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. హ్యూమన్ ట్రయల్స్ తర్వాత, నాగు పాము కాటుకు సైతం ఈ ఔషధం అత్యంత చౌకైన, సురక్షితమైన, ప్రభావంతమైనదిగా సైంటిస్టులు గుర్తించారు. హిపారిన్ సహా రక్తాన్ని పలుచగా మార్చే ఇతర ఔషధాలతో సైంటిస్టులు.. మనుషులు, ఎలుకల్లో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించారు. ఆ ఔషధాలు.. నాగు పాము కాటుతో ఏర్పడే 'నెక్రోసిస్'ను ఆపగలవని 'సైన్స్ ట్రాన్స్‌లేషన్ మెడిసిన్' జర్నల్ కథనం పేర్కొన్నది.

దేశంలో నిమిషానికి 3 బాల్య వివాహాలు

న్యూఢిల్లీ, జూలై 18: మన దేశంలో ప్రతి నిమిషం ముగ్గురు బాలికలకు బలవంతంగా వివాహాలు జరుగుతున్నాయి. 'ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్' టీమ్ తాజా అధ్యయనంలో ఈ దిగ్భ్రాంతికరమైన విషయం వెల్లడైంది. వాస్తవానికి దేశంలో జరుగుతున్న బాల్యవివాహాల్లో చాలా తక్కువ మాత్రమే ఎన్‌సీఆర్‌బీ దృష్టికి వస్తున్నాయి. ఉదాహరణకు 2022 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా రోజుకు సగటున 3 బాల్యవివాహాల కేసులు మాత్రమే నమోదయ్యాయి. కానీ, అప్పట్లో ఈ సగటు 21కిపైగానే ఉన్నట్టు 'ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్' టీమ్ పేర్కొన్నది. 2011 జనాభా లెక్కలతోపాటు ఎన్‌సీఆర్‌బీ, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21) డాటాను 'ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్' టీమ్ విశ్లేషించింది.

మూఢనమ్మకాలు, క్షుద్రవిద్యల నిరోధానికి చట్టం తేవాలి

న్యూఢిల్లీ: సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు, క్షుద్రవిద్యలను నియంత్రించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ సుప్రీం కోర్టులో ఒక పిల్ దాఖలైంది. కేవలం మూఢ నమ్మకాల వల్ల ఇటీవల యూపీలోని హాథ్రాస్ లాంటి ఘటన చోటుచేసుకుని తొక్కిసలాటలో 121 మంది మరణించారని పిల్‌లో పేర్కొన్నారు. అలాగే అతీంద్రీయ శక్తులు వస్తాయన్న మూఢ నమ్మకంతో 2018లో ఢిల్లీలోని బురారీలో 11 మంది సభ్యులున్న కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు.

డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్?

చెన్నై: తమిళనాడు యువజన సంక్షేమ శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ త్వరలోనే ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కాబోతున్నారు. త్వరలో దీనికి సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. తనను ఉప ముఖ్యమంత్రిగా నియమించాలని తన తండ్రి ఎంకే స్టాలిన్‌ని ఉదయనిధి కోరినట్టు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి పని భారం తగ్గడానికి కూడా ఇది దోహదపడుతుందని డీఎంకే వర్గాలు చెప్తున్నాయి. స్టాలిన్ వచ్చే నెల 22న అమెరికాకు వెళ్తున్నారు. అప్పటిలోగానే ఉదయనిధిని ఉప ముఖ్యమంత్రిగా నియమించే అవకాశాలు ఉన్నాయి.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల చిచ్చు

32 మంది మృతి.. 2,500 మందికి గాయాలు

టీవీ స్టేషన్‌కు నిప్పు.. విద్యాసంస్థల మూసివేత

రైళ్లు, బస్సుల రాకపోకలకు అంతరాయం

ఢాకాలో నిరసనకారులు నిప్పు పెట్టడంతో కాలిపోతున్న వాహనాలు

ఢాకా, జూలై 18: మన పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల కోటా చిచ్చు రగులుకుంది. ప్రభుత్వం భర్తీ చేసే సివిల్ సర్వీస్ పోస్టులలో స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు మూడో వంతు రిజర్వేషన్ల కోటాను పునరుద్ధరిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై విద్యార్థులు భగ్గుమన్నారు. దేశవ్యాప్తంగా ఈ నెల 1 నుంచి ఆందోళన చేపడున్నారు. ఇది హింసాత్మకంగా మారడంతో 32 మంది మరణించగా, 2,500 మందికి పైగా గాయపడ్డారు. మృతులలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. వేలాది మంది విద్యార్థులు కర్రలు, రాళ్లు, ఇతర మారణాయుధాలతో భద్రతా దళాలపై దాడులకు దిగుతున్న దృశ్యాలు దేశమంతా కన్పిస్తున్నాయి. రాజధాని ఢాకాతో పాటు ఛట్టోగ్రామ్, రంగ్‌పూర్, క్యుమిలా వంటి ప్రాంతాలకు ఈ హింస పాకడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పౌరులు బిక్కుబిక్కుమంటున్నారు. గురువారం కొందరు విద్యార్థులు రంగ్‌పూర్‌లోని రోకియా యూనివర్సిటీ వీసీ గృహాన్ని తగలబెట్టారు. బంగ్లాలో హింసాత్మక ఘటనలు జరుగుతుండటంతో ఆ దేశానికి ప్రయాణాలు పెట్టుకోవద్దంటూ భారత్ తమ పౌరులకు అడ్వయిజరీ జారీ చేసింది.

టీవీ స్టేషన్‌కు నిప్పు

ఆందోళన చేస్తున్న విద్యార్థులు గురువారం మధ్యాహ్నం దక్షిణ ఢాకాలోని రాంపురలో ఉన్న బంగ్లాదేశ్ టెలివిజన్ సెంటర్‌కు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో ఆ భవనంతో పాటు ఆవరణలో ఉన్న కార్లు, బైక్‌లు, ఇతర వాహనాలు కూడా మంటల్లో దగ్ధమయ్యాయి. పలువురు సిబ్బంది, పాత్రికేయులు భవనం లోపలే చిక్కుకుపోయారు. ముందు జాగ్రత్త చర్యగా బంగ్లాలోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఢాకా, ఇతర నగరాలలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ) రక్షణలో ప్రభుత్వ ఆఫీస్‌లు, బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ సిబ్బంది వీధులలో పహారా కాస్తున్నారు.

ఇంటర్నెట్ సర్వీసులకు అంతరాయం

బంగ్లాదేశ్‌లో నెట్‌వర్క్ అందక గురువారం పలువురు మొబైల్ యూజర్లు ఇబ్బందులు పడ్డారు. తమ ఫోన్లలో ఇంటర్నెట్ పనిచేయడం లేదని పలువురు ఫిర్యాదులు చేశారు. 16 నుంచి అన్ని యూనివర్సిటీలలో 4జీ నెట్‌వర్క్‌ను నిలిపివేశారు. అయితే 2జీ నెట్‌వర్క్ పనిచేస్తుండటంతో సాధారణ వాయిస్ కాల్స్ చేసుకుంటున్నారు.

49 జిల్లాలతో 'భిల్ ప్రదేశ్'!

రాజస్థాన్ గిరిజనుల డిమాండ్

జైపూర్, జూలై 18: రాజస్థాన్ గిరిజనులు మరోసారి ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేశారు. రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని 49 జిల్లాలతో 'భిల్ ప్రదేశ్'ను ఏర్పాటు చేయాలని కోరారు. రాజస్థాన్‌లో ఉన్న పాత 33 జిల్లాల్లో 12 జిల్లాలు కొత్త రాష్ట్రంలో చేర్చాలన్నారు. భిల్ సొసైటీకి చెందిన ఆదివాసి పరివార్ సహా 35 సంస్థల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పండిట్‌ల ఆదేశాలు ఎంతమాత్రం పాటించవద్దని ఆదివాసీ పరివార్ సంస్థ వ్యవస్థాపక సభ్యురాలు మనేక దామోర్ గిరిజన మహిళలకు పిలుపునిచ్చారు. 'గిరిజన కుటుంబాలు సిందూరం పెట్టుకోవద్దు, మంగళ సూత్రం ధరించ వద్దు. గిరిజన మహిళలు, బాలికలు విద్యపై దృష్టి సారించండి. ప్రతి ఒక్కరూ ఇక నుంచి ఉపవాసాలు మానండి. మనం హిందువులం కాదు' అని ఆమె అన్నారు. ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ను తమ పార్టీ ఎప్పటి నుంచో దీనిని చేస్తున్నదని భారత్ ఆదివాసీ పార్టీ ఎంపీ రాజ్‌కుమార్ రోట్ తెలిపారు.

యజమానుల పేర్లు ప్రదర్శించాలి

కన్వర్‌యాత్ర మార్గంలోని హోటళ్లకు యూపీ పోలీసుల ఆదేశాలు

తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న విపక్షాలు

లక్నో: కన్వర్ యాత్ర సందర్భంగా ఉత్తరప్రదేశ్ పోలీసులు జారీచేసిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్వర్ యాత్ర సాగే మార్గంలోని హోటళ్లు, దాబాలు, ఇతర ఆహార విక్రయకేంద్రాలు తమ యజమానుల పేర్లను స్వచ్ఛందంగా ప్రదర్శించాలంటూ జారీచేసిన ఆదేశాలపై ప్రతిపక్షాలు సహా సామాన్యులు సైతం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇది మత వివక్ష తప్ప మరేం కాదని, చూస్తుంటే ఉత్తరప్రదేశ్ కాస్తా హిట్లర్ తాలూకు జర్మనీలా ఉందని మండిపడుతున్నారు. పోలీసులు మాత్రం తమ ఆదేశాలను సమర్థించుకుంటున్నారు. భక్తులకు సాయం చేయాలన్న ఉద్దేశమే తప్ప ఇందులో మతపరమైన ఎలాంటి వివక్ష లేదని చెప్తున్నారు. కన్వర్ యాత్ర మార్గంలో దుకాణదారులు అన్ని రకాల ఆహారపదార్థాలు విక్రయిస్తారని, కాబట్టి యాత్రికుల్లో గందరగోళం తలెత్తి తద్వారా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండేందుకే ఈ ఆదేశాలు జారీచేసినట్టు పోలీసులు చెప్పారు. ఈ ఆదేశాలపై ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ ఇది దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష, హిట్లర్ జర్మనీలోని 'జుడెన్ బాయ్‌కాట్' తప్ప మరోటి కాదని మండిపడ్డారు. వ్యాపారులు తమ పేర్లను ప్రదర్శిస్తే కన్వర్ యాత్రికులు ముస్లిం దుకాణాల్లో పొరపాటున కూడా కొనకుండా ఉంటారన్న ఉద్దేశమే ఇందులో కనిపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

100 దేశాల కంటే ఎక్కువ విద్యుత్తు

వాడేస్తున్న గూగుల్, మైక్రోసాఫ్ట్

న్యూఢిల్లీ: టెక్ దిగ్గజాలు గూగుల్, మైక్రోసాఫ్ట్ విద్యుత్తు వినియోగం భారీ స్థాయికి చేరుకుంది. 2023లో ఈ రెండు కంపెనీలు 24 టెరావాట్ అవర్ విద్యుత్తును వినియోగించాయని తేలింది. దాదాపు 100కు పైగా దేశాలను మించి ఈ కంపెనీలు విద్యుత్తు వినియోగిస్తున్నట్టు వెల్లడైంది. ఆ రెండు కంపెనీలు మొత్తం 48 టెరావాట్ అవర్ విద్యుత్తును వాడుతున్నాయని, దీనివల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఏర్పడుతున్నదని, కర్బన ఉద్గారాలు పెరగడానికి దారితీస్తున్నదని విమర్శలున్నాయి. టెక్ కంపెనీల డాటా సెంటర్లు, ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ నుంచి పెద్ద మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతున్నదనే ఆరోపణలున్నాయి.

నేడే బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING FULL SWING

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | సెవ్రేషన్ సినిమాస్ - ఖైతరాబాద్ 11.15,6.30
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15 | అంజలి - సికింద్రాబాద్, తాళ్ళాలి - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.45
ప్రసాద్ ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,5.05,8.30,10.55 | PVR ఎస్2 - మల్లాపూర్ 12.30,3.50,7.10,10.30 | Cinepoli లులు మాల్ - కూకట్‌పల్లి 1.50,5.05,7.50,11.10 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.25,2.45,6.20,9.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30,5.10,7.40 | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.50,4.10,7.30 | Cinepoli CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.10,7.45,11.00 | ఆర్.సి.పురం 1.45,4.10,7.35,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.40,7.40,11.00 | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.15,4.10,7.30,10.50 | Cinepoli మంత్రామాల్ - అత్తాపూర్ 1.45,4.15,7.50,11.05 | రాధిక - కాప్రా 10.00,4.30,7.55,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.50,10.20 | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.20,4.20,10.40 | Cinepoli డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 1.35,4.15,7.40,11.05 | చందానగర్ 10.05,1.20,4.25,7.45,10.50
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.25,1.45,4.40,7.50,11.10 | INOX సత్వనెక్లెస్ - కవాడిగూడ 1.50,7.30,10.50 | Cinepoli సుధ ఎ/సి - శాలిబండ 7.40,11.10 | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.10,4.20,7.35,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.40,7.10,10.30 | INOX అశోక - వై.జంక్షన్ 11.15,1.00,7.10,10.30 | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.00,1.20,4.05,7.55,10.30 | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 7.25,10.30
PVR ఎర్రమంజిల్ 10.20,4.20,7.40,11.00 | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,3.20,6.35,9.45 | TIVOLI టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40 | సినీప్లానెట్ - కొంపల్లి 10.25,1.45,4.15,7.30,10.55
PVR మూసారంబాగ్ 11.05,.4.35,7.20,10.20 | మీరజ్ - ఐడిపిఎల్ 1.20,4.30,7.40,10.50 | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,4.45,7.45 | మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.40,10.30
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.30,7.40,11.00 | మీరజ్ - చందానగర్ 12.50,4.10,7.30,10.50 | AMB అమీర్‌పేట్ 9.55,1.05,4.15,7.25,10.35 | మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.30,4.30,8.15,10.45
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,7.50,11.10 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,3.50,7.10,10.30 | AMB గచ్చిబౌలి 9.20,12.30,4.20,7.25,10.25 | AMR మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.00,7.10,10.30 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,1.00,7.00,10.30 | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.15,1.40,4.30,7.55,11.00 | ఆపర్ణ - నల్లగండ్ల 11.45,1.50,4.30,7.35,10.40

వరంగల్ జిల్లా
ఏషియన్ జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ యస్2 సినీమాస్ - వరంగల్
ఏషియన్ అశోక - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
కాకతీయ ఎ/సి - పరకాల
మైత్రి లక్ష్మి - మహబూబాబాద్
ఎస్‌వీసీ కృష్ణ - జనగాం
శాంతి 70 ఎ/సి- మర్రిపెడ

ఖమ్మం జిల్లా
వినోద 70 ఎ/సి- ఖమ్మం
పరమేశ్వర 70 ఎ/సి- కొత్తగూడెం
సాయిబాలాజీ - సత్తుపల్లి
బాలాజీ 70 ఎ/సి- సత్తుపల్లి
సీతారామ - మణుగూరు
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా

కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర - కరీంనగర్
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి- జగిత్యాల
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
మిమల్ ఎ/సి - సిరిసిల్ల

మహబూబ్‌నగర్ జిల్లా
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
ఎవిడి వెంకటాద్రి - మహబూబ్‌నగర్
పరమేశ్వర 70 ఎ/సి- షాద్‌నగర్
SVC సినిమాస్ - గద్వాల్
వెంకటేశ్వర ఎ/సి- అమన్‌గల్
MYTHRI పార్థసారథి - కల్వకుర్తి
శ్రీరామ ఎ/సి - వనపర్తి

నల్గొండ జిల్లా
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెవార్ ఎ/సి - కోదాడ
వెంకటేశ్వరఎ/సి - కోదాడ

నిజామాబాద్ జిల్లా
పివిఆర్ వేణు- నిజామాబాద్
ఏషియన్ ఉపాప్రసాద్- నిజామాబాద్
దర్పన్ 70 ఎ/సి- కామారెడ్డి
పివిఆర్ జీవన్ రెడ్డి- ఆర్మూర్
వెంకటేశ్వర 70 ఎ/సి- బాన్సువాడ

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి- ఆదిలాబాద్
వెంకటేశ్వర- మంచిర్యాల
SVC జెమిని- మంచిర్యాల
కమల 70 ఎ/సి- భైంసా
పిక్చర్ హౌస్- ఆసిఫాబాద్
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్

మెదక్ జిల్లా
SVC శ్రీనివాస- సిద్దిపేట
జ్యోతి 70 ఎ/సి- సదాశివపేట
మోహన్ ఎ/సి- జహీరాబాద్
తిరుమల70 ఎ/సి- గజ్వేల్
సంగారెడ్డి ఎ/సి- సంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా
లక్ష్మి 70 ఎ/సి- తాండూరు

రాయచూర్ జిల్లా
మీరజ్ సినీమాస్- రాయచూర్
పూర్ణిమ ఎ/సి - రాయచూర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

UNANIMOUS EPIC BLOCKBUSTER
4వ వారం

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డీ)
ప్రశాంతి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట్ 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల 70 ఎ/సి - అర్గుల్ 11.00,2.15,6.00,9.30
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.05,1.05,3.45,7.15,10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.50,1.15,3.30,7.00,10.30
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,12.30,3.55,7.20,10.45PM
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30PM
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.15,6.00,9.15PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.15,1.05,3.50,7.35,10.40PM
రాధిక ఎ/సి - కాప్రా 10.05,1.05,4.25,7.35,10.55
జెపి సినిమా ఎ/సి - చందానగర్ 10.00,1.05,4.20,7.25,10.45PM
షా కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 11.00,2.45,6.15,9.45PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,12.30,3.55,7.20,10.45
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.20,12.55,4.10,7.20,10.40PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,10.30PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డీ) 12.15,7.05,10.50
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 2డీ) 11.00,6.30,10.15 (హిందీ 2డీ) 2.45PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డీ) 10.05,7.25,11.00 (హిందీ 2డీ) 1.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డీ) 11.30,3.15,7.00,10.45 (తెలుగు 2డీ) 10.00AM (హిందీ 2డీ) 1.45
PVR నెక్స్ట్ గలేరియా - పంజాగుట్ట (తెలుగు 3డీ) 10.00,1.45,6.20,10.05 (హిందీ 2డీ) 4.30PM

అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరామ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,6.30PM
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ హిందీ 3డీ: 11.00AM తెలుగు 3డీ: 2.15,6.00
తాళ్ళాలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
సర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ (4D)(తెలుగు) (తెలుగు 3డీ) 11.25,3.10,6.55,10.40 (హిందీ 2డీ) 10.00PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డీ) 11.15,3.00,6.45 10.30 (హిందీ 2డీ) 10.00PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.10,4.20,10.45
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డీ) 10.20,7.05,10.50 (హిందీ 2డీ) 4.10PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.20,7.05,10.50
PVR పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డీ) 11.00,2.45,6.30,10.15
Cinepoli లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.00,11.15 (హిందీ 3డీ) 7.40
Cinepoli CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డీ) 10.00,4.15 (హిందీ 2డీ) 7.10
Cinepoli డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ (తెలుగు 3డీ) 10.00,4.15,11.05 (హిందీ 2డీ) 12.40PM, 2D 7.30
Cinepoli మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ (తెలుగు 3డీ) 10.00,4.15,11.05 (తెలుగు 2డీ) 7.30 (హిందీ 2డీ) 12.40 (హిందీ 3డీ) 7.00PM
Cinepoli సుధ ఎ/సి- శాలిబండ (తెలుగు 3డీ) 10.00,4.10 (హిందీ 2డీ) 12.35,7.25 (హిందీ 3డీ) 11.00PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 2డీ) 11.40,3.20,6.30,10.15
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ (తెలుగు 2డీ) 11.40,3.20,6.30,10.15
మీరజ్ సినిమాస్ - చందానగర్ (తెలుగు 2డీ) 11.40,3.20,7.00,10.40
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 2డీ) 11.30,3.10,6.50,10.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.15
సెవ్రేషన్ ఎ/సి - ఖైరతాబాద్ (తెలుగు 3డీ) 11.30,3.00,10.00 MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ తెలుగు 3డీ: 2.45,10.15PM
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ (తెలుగు 2డీ) 11.20,3.00,6.40,10.20
MYTHRI ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డీ)